W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
14-8-2025





06

జనజీవనానికి ఆటంకాలు లేకుండా

## తక్షణ చర్యలు చేపట్టాలి


రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలతో జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

# వానా వానా వందనం

## ఆగని వాన.. పొంగుతున్న వాగులు వంకలు

- ఆగని వాన.. పొంగుతున్న వాగులు వంకలు
- భారీ వర్షాలతో అతలాకుతలం
- ఖమ్మంలో వరద భయం
- పొంగిపొర్లుతున్న పాలేరు, వైరా రిజర్వాయర్లు మున్నేరు, ఆకేరు వాగుల మధ్య నిలిచిపోయిన రవాణా
- ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో అధికారుల హై అలర్ట్
- రంగంలోకి జిల్లా కలెక్టర్లు.. అధికారయంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఖమ్మం జిల్లా ఆగస్టు 13న చరిత్రలో నిలిచిపోయేలా రికార్డు స్థాయిలో వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం ఒకే రోజులో 575.0 మి.మీ. వర్షపాతం నమోదవడం, మున్నేరు, ఆకేరు వాగులు, పాలవాగు ఉధృతంగా పొంగి పొర్లడం, పాలేరు -వైరా రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండి అలుగుపారడం, చెరువులు జలకళతో పొంగిపొర్లడం జిల్లాను అతలాకుతలం చేశాయి.



### వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం

ఖమ్మం జిల్లాలో ఆగస్టు 13న వర్షాలు విపరీతంగా కురిశాయి. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 575 .4 మి.మీ., ఆపై గంటలో మరో 77.6 మి.మీ. వర్షం పడింది. జిల్లా సగటు వర్షపాతం 27.4 మి.మీ.గా నమోదైంది. అత్యధిక వర్షపాతం పొందిన మండలాలు - మధిర (66.5 మి.మీ.), వెంసూరు (62.3 మి.మీ.), కుసుమాంచీ (52.3 మి.మీ.), బోనకల్ (49.5 మి.మీ.), ఎర్రుపాలెం (47.0 మి.మీ.). వీటిలో సఖినవీడు, ఇనగాలి, మొలుగుమాడు, కృష్ణాపురం ప్రాంతాల్లో వరి పొలాలు నీటమునిగాయి.తక్కువ వర్షపాతం - తల్లడ, సింగరేణి (2.3 మి.మీ.), వైరా (5.8 మి.మీ.).

06

## జాతీయ పతాక కాంతుల్లో సత్తుపల్లి



07

సత్తుపల్లి పట్టణం ఈరోజు దేశభక్తి రసరంగుల హరివిల్లులా మెరిసి పోయింది. స్వాతంత్ర్య దినోత్సవో త్సాహం, దేశమాత పట్ల అఖండ భక్తి కలిసిన ఆవేశ తరంగాలు పట్టణాన్ని ఊపేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, 'ఆపరేషన్ సింధూర్ విజయో త్సవం' విజయాన్ని స్మరించు కుంటూ, జాతీయవాదుల ఆధ్వ ర్యంలో బుధవారం తిరంగా ర్యాలీ అద్భుతంగా నిర్వహించబడింది.

## అప్రమత్తంగా ఉండాలి...



05

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.